ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.12.02.2026 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రేపు రాష్ట్రంలో జరిగే మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.

2. గాంధి సరోవర్ శంకుస్థాపన ఉత్సవానికి రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు న్యూఢిల్లీలో కలిసి ఆహ్వానించారు.

3. మక్తల్ లో బిజెపి అభ్యర్థి మహాదేవప్ప ఆత్మహత్యలో తన ప్రమేయం లేదని, ఆరోపణలు నిజమని తేలితే ఎలాంటి పరిణామాలకైనా సిద్ధమని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.

4. రాష్ట్రంలో భారీ పరిశ్రమల్లో అగ్నిప్రమాద నివారణకు, కార్మికుల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు.

**<u>మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు</u>**

రాష్ట్రంలోని 7 నగర పాలక సంస్థలు , 116 పురపాలక సంఘాల కు నిన్న జరిగిన పోలింగ్ కు సంబంధించిన ఓట్లను రేపు లెక్కిస్తారు. అందుకోసం 136 కేంద్రా లు ఏర్పాటు చేశారు.

సుమారు 73.01 శాతం మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. ముందు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు చేపడతారు. నగర పాలక సంస్థల మేయర్లు , ఉప మేయర్లు, పురపాలక సంఘాల చైర్మన్లు , వైస్ చైర్మన్ల పదవులకు ఈనెల 16న పరోక్ష పద్ధతిలో ఎన్నికల జరుగుతాయి.

డెస్క్

**NARAYANPET:**

నారాయణపేట్ జిల్లాలో రేపు జరిగే ఓట్ల లెక్కింపు కోసం అన్ని ఏర్పాటు పూర్తయ్యాయని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. మక్తల్ పురపాలక సంఘంలో ఓట్ల లెక్కింపు ఏర్పాట్లను ఆయన తనిఖీ చేశారు. పురపాలక సంఘంలో మొత్తం 16 వార్డులు ఉండగా, 6వ వార్డులో బిజెపి అభ్యర్థి ఆత్మహత్య వల్ల 15 వార్డులకు పోలింగ్ జరిగిందని ఆయన తెలిపారు.

బైట్ ... అదనపు కలెక్టర్ శ్రీనివాస్

**PTC, NPT**

**ర్యాలీలు, ఊరేగింపులకు అనుమతి లేదు**

రేపు లెక్కింపు జరగనున్న మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం లాంటి చర్యలకు అనుమతి లేదని ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితిక పంత్ తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించి న అనంతరం మాట్లాడుతూ లెక్కింపు కేంద్రాల వద్ద శాంతిభద్రతలు కాపాడేందుకు పటిష్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

పిటిసి, ఆసిఫాబాద్

**CM-RAJNATH:**

ఈ నెలాఖరులో జరిగే గాంధి సరోవర్ ప్రాజెక్ట్ శంకుస్థాపన ఉత్సవానికి రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను ఆహ్వానించారు. నిన్న ఢిల్లీ చేరుకున్న ముఖ్యమంత్రి ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసి రాష్ట్రంలో జరిగిన మున్సిపల్

ఎన్నికల పోలింగ్ గురించి వివరించారు. ఈరోజు ఆయన రక్షణ మంత్రి రాజ్ నాథ్ ను కలుసుకుని గాంధి సరోవర్ ప్రాజెక్ట్ శంకుస్థాపనకు ఆహ్వానించారు. ఈసా మూసీ నదుల సంగమ ప్రదేశంలో ఈ ప్రాజెక్ట్ ఏర్పాటవుతుందని, అది మూసీ నది రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో ముఖ్యమైన భాగమని తెలిపారు. బాపూ ఘాట్ ను విద్య, సంస్కృతి, ఆధ్యాత్మికత, పర్యావరణ స్పృహకు ప్రపంచ స్థాయి కేంద్రంగా చేయాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి వివరించారు.

**PTC, HYD**

**<u>CM-NAIDU:</u>**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుని కలుసుకుని తెలంగాణలో కీలక విమానాశ్రయ ప్రాజెక్టుల గురించి చర్చించారు. మామునూరు విమానాశ్రయానికి సంబంధించి భూ సేకరణ పూర్తైన వెంటనే నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. కొత్తగూడెం విమానాశ్రయానికి పాల్వంచలో స్థలం గుర్తించినందున ఓఎల్ఎస్ సర్వే , ఫీజుబిలిటీ స్టడీ నిర్వహించాలని , అంతర్గాం ఎయిర్ పోర్ట్ కు ప్రత్యమ్నాయ స్థలం గుర్తించినందున వెంటనే అనుమతులు మంజూరు చేయాలని కోరారు . ఆదిలాబాద్ విమానాశ్రయ అభివృద్ధికి 249.82 ఎకరాల స్థలాన్ని కేంద్ర ప్రభుత్వానికి బదిలీ చేసేందుకు సిద్ధమని కూడా ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రికి తెలియజేశారు.

MSV

**VAKITI:**

మక్తల్ లో బిజెపి అభ్యర్థి మహా దేవప్ప ఆత్మహత్యలో తన ప్రమేయం ఉందని వచ్చిన ఆరోపణల్ని మంత్రి వాకిటి శ్రీహరి నిర్ద్వంధ్వంగా ఖండిస్తూ... ఈ ఆరోపణలు నిజమని తేలితే ఎటువంటి పరిణామాలకైనా తాను సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. తానెప్పుడు మహా దేవప్పకు ఫోన్ చేయలేదని, కావాలంటే తన కాల్ డేటా రికార్డ్ ను పరిశీలించుకోవచ్చని మంత్రి సూచించారు. పోస్ట్ మార్టం నివేదిక వెలుగుచూసిన తర్వాతే మరణానికి కారణం తెలుస్తుందని

శ్రీహరి అన్నారు. ఎన్నికలకు సంబంధించిన భయం వల్లే ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు నమ్ముతున్నారని, ఈ విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు.

**MSV**

**సీతక్క**

ములుగు జిల్లా పాలంపేటలోని రామప్ప ఆలయాన్ని మంత్రి సీతక్క ఈరోజు సందర్శించారు. శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ , ఇప్ప పువ్వు లడ్డు విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ...

బైట్ ... సీతక్క

పిటిసి, ములుగు

**మహా శివరాత్రి సమీక్ష**

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వేములవాడలో మహా శివరాత్రి జాతర ను విజయవంతం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆదేశించారు. ఈనెల 14, 15, 16 తేదీల్లో మహా శివరాత్రి జాతర సందర్భంగా అన్ని శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా బస్ లు సిద్ధం చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. జాతరకు ముందు నుంచి తరువాత మూడు రోజుల వరకు పారిశుధ్య సేవలు అందించాలని ఆదేశించారు.

పిటిసి, సిరిసిల్ల

**CS:**

రాష్ట్రంలో భారీ పరిశ్రమల్లో అగ్నిప్రమాద నివారణకు, కార్మికుల భద్రతకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఆయన ఈరోజు ఇటీవల సిగాచీ

పరిశ్రమలో జరిగిన సంఘటనపై సమీక్ష సమావేశం సందర్భంగా మాట్లాడుతూ... నిబంధనలను అనుసరించి ప్రమాదాల నివారణకు కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. పరిశ్రమలో మరణించిన వారి కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లింపు, న్యాయ స్థానాల్లో కేసుల పురోగతిని గురించి సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా భారీ, మధ్య తరహా, చిన్న పరిశ్రమల్లో వివిధ శాఖల సమన్వయంతో తనిఖీలు నిర్వహించేందుకు బృందాలను ఏర్పాటు చేయాలని కూడా ఆదేశించారు. అగ్ని ప్రమాద భద్రతా ప్రమాణాల నిర్వహణపై ఎప్పటికప్పుడు నియంత్రణ చేపట్టాలని సూచించారు.

MSV

**GRANTS:**

తెలంగాణ లోని గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం అదనపు నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. గతంలో 259 కోట్ల 36 లక్షల రూపాయలు విడుదల చేయగా, ఇప్పుడు 387 కోట్ల రూపాయలు విడుదల చేయడంతో మొత్తం గ్రామ పంచాయతీలకు వచ్చిన నిధులు 646 కోట్ల 46 లక్షలకు చేరుకున్నాయి. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు ముగియడంతో ఈ నిధులను దశల వారిగా విడుదల చేస్తారు.

**MSV**

**FISHERIES:**

2025-26 సంవత్సరానికి ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద సబ్సిడీపై ఐస్ బాక్సులతో కూడిన మోటారు సైకిళ్ల మంజూరుకి దరఖాస్తు చేసుకోవాలని జనగామ జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీనివాస్ మత్స్యకారులను, చేపల పెంపకం దారులను కోరారు. ఈ పథకం కింద మహిళలు, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ జాతుల వారికి 60 శాతం సబ్సిడీ, మిగతా వారికి 40 శాతం సబ్సిడీ లభిస్తుంది. ఈనెల 28వ తేది లోగా జనగామ లోని జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయంలో జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని శ్రీనివాస్ కోరారు.

**PTC, JGN**

**CM-CUP:**

రెండవ విడత సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలను కామారెడ్డిలో ఇందిరా గాంధి స్టేడియంలో కలెక్టర్ ఆశీస్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్ తో కలిసి ప్రారంభించారు. యువతలో క్రీడలు శరీర దారుఢ్యాన్ని, క్రమశిక్షణను, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నారు. గ్రామీణ, పట్టణ యువత తమ ప్రతిభను నిరూపించుకోవడానికి క్రీడా పోటీలు అద్భుతమైన వేదికగా నిలుస్తాయని కలెక్టర్ తెలిపారు.

**PTC, KMR**



**CM-RAJNATH:** Telangana Chief Minister Revanth Reddy invited Union Defence Minister Rajnath Singh to attend the foundation stone-laying ceremony for the Gandhi Sarovar project, scheduled for the last week of February. CM Revanth Reddy reached Delhi yesterday. Later, he met AICC chief Mallikarjuna Kharge to apprise him on the just concluded Municipal Elections in the State. Today, CM met Union Defence Minister Rajnath Singh. During the meeting, the Chief Minister extended a formal invitation to the Union Minister to attend the foundation stone-laying ceremony for the Gandhi Sarovar project, scheduled for the last week of February. Revanth Reddy explained to Rajnath Singh that this project, situated at the confluence of the Eesa and Musi rivers, is a key component of the Musi Riverfront Development initiative. Furthermore, he detailed the government's vision to transform Bapughat into a world-class center for education, culture, spirituality, and environmental consciousness. PTC/HYD 13

**US-TRADE:** India’s trade surplus with the United States could cross 90 billion dollars annually after the new trade deal. This may also lead to an additional surplus of at least 45 billion dollars per year. A research report released today by the State Bank of India (SBI) said this increase is equal to 1.1 per cent of India’s GDP. It could also result in savings of 3 billion dollars in foreign exchange reserves. SBI Chief Economic Adviser Soumya Kanti Ghosh has said that, as per preliminary estimates, Indian exporters may raise exports of the top 15 items to the US by 97 billion dollars in a year. Including other items, the potential increase can easily cross 100 billion dollars. He added that India’s trade surplus with the US stood at 40.9 billion dollars last year. It can now rise to over 90 billion dollars

annually. The report also highlighted the recent trade deal with the European Union. It said the agreement has opened up a 260 billion dollar textile market to India with zero duty on textile imports. NSD

**BJP-US TRADE:** Bharatiya Janata Party's (BJP) Punjab President, Sunil Jakhar, has invited farmer organisations from the state for a dialogue on the India-US trade agreement. Stating that if the farmers see any shortcomings in the agreement, then they should choose the path of discussion rather than agitation. He reiterated that the agreement will not have any adverse impact on farmers, especially those in Punjab, and will instead benefit industry and trade while creating new employment opportunities for the youth. NSD



**VAKITI:** Minister Vakiti Srihari has categorically denied any involvement in the suicide of BJP candidate Mahadevappa in Makthal, stating that he is prepared to face any consequences if the allegations against him are proven true. Addressing the media, the minister claimed he never called Mahadevappa and suggested checking the call data records to verify this. He emphasized that the true cause of death will only be known after the post-mortem report is released. Srihari mentioned that the family members believed the suicide was driven by election-related fear, asserting that the law will take its own course in this matter. MSV 8

**GRANTS:** The Union Government has released additional funds to the gram panchayats in Telangana under the 15th Finance Commission grants. Following an initial release of 259.36 crore rupees, a fresh tranche of 387 crore rupees has been disbursed, bringing the total released amount to 646.46 crore rupees. These funds are being released in phases now that the panchayat elections in the state have been successfully completed. MSV 6

**NARAYANAPET:** All arrangements have been finalized to conduct the municipal election vote counting in a peaceful atmosphere, said Narayanpet District Additional Collector Srinivas. Inspecting the preparations for the tomorrow's vote count in Makthal municipality, he noted that although the municipality has 16 wards, elections were held for only 15 due to the suicide of the BJP candidate in the sixth ward. The counting process is scheduled to begin at 8 AM, starting with postal ballots, using a total of eight tables. He projected that the final results will likely be released by 1 PM. PTC/NPT(BYTE) 8

**PRADHAN:** Union Education Minister Dharmendra Pradhan today said the government is actively strengthening the integration of Artificial Intelligence (AI) in the education sector. Addressing the Bharat Bodhan AI Conclave 2026 in the national capital, he noted that work on AI in India's education ecosystem is

advancing at a rapid pace and that the country possesses a strong and abundant talent pool. The Minister said that AI will be incorporated into India's education framework from Class 3 through advanced research levels, not only as a subject of study, but also as a research theme, a model of innovation, and a communication strategy. NSD 9



**CS:** State Government Chief Secretary K. Ramakrishna Rao has directed high-ranking officials to implement robust measures for fire accident prevention and worker safety in heavy industries. During a review meeting at the Dr. B.R. Ambedkar State Secretariat regarding the recent incident at Sigachi Industries, the Chief Secretary ordered the preparation of a clear manual detailing necessary precautions and actions. He also reviewed the progress of court cases and the payment of ex-gratia to the families of the deceased workers. Furthermore, Rao instructed officials to establish joint inspection teams comprising various departments to conduct coordinated inspections of large, medium, and small-scale industries across the state. He emphasized the need for regular monitoring to ensure fire safety standards are maintained. MSV 11

**PM:** Prime Minister Narendra Modi today said that Finance Minister Nirmala Sitharaman gave a comprehensive picture of how this year's Budget will contribute to the nation's economic transformation in her speech in the Lok Sabha. Sharing the video of the Finance Minister's reply on the budget in the Lok Sabha on social media, Modi said that she emphasised on Reform Express, support to MSMEs, skilling, push to next-gen infrastructure, education, among others. NSD 6

**CM-NAIDU:** Chief Minister Revanth Reddy met with Union Civil Aviation Minister Ram Mohan Naidu to discuss key aviation projects in Telangana. Following the completion of land acquisition, the Chief Minister requested that necessary works commence immediately for the Mamnoor Airport. Regarding the proposed Kothagudem Airport, he urged the Minister to initiate the Obstacle Limitation Surface (OLS) survey and feasibility study now that a site has been identified in Palwancha. Furthermore, for the Antargaon Airport, Reddy asked for swift approvals based on the identification of an alternative location. Finally, the Chief Minister informed the Union Minister that an additional 249.82 acres of land are ready to be handed over to the Central Government for the development of the Adilabad Airport. MSV 11

**ICC MEN'S T20 :** In the ICC Men’s T20 Cricket World Cup, Nepal were ______ for ______ in ______ overs against Italy in the 17th match of T20 World Cup at the Wankhede Stadium, Mumbai, when reports last came in. Italy won the toss and opted to bowl first. Meanwhile, India will take on Namibia at the Arun Jaitley Stadium in Delhi at 7 PM today. Earlier in a day, Sri Lanka won the match defeating Oman by 105 runs at Pallekele International Cricket Stadium in Sri Lanka. Put into bat first, Sri Lanka posted a target of 226 runs with the loss of 5 wickets in stipulated 20 overs. In reply, Oman could score just 120 runs losing 9 wicket in 20 overs. NSD 9

**FISHERIES:** Jangaon District Fisheries Officer Srinivas announced that applications are being invited from interested fishermen and fish farmers for the sanction of motorcycles with ice boxes under a subsidy scheme through the Pradhan Mantri Matsya Sampada Yojana for the 2025-26 fiscal year. Under this initiative, a 40% subsidy is available for general category applicants, while women, scheduled castes, and scheduled tribes are eligible for a 60% subsidy. Interested individuals are requested to submit their applications at the District Fisheries Office, located at F-24 in the IDOC complex, Jangaon, before the 28th of this month. PTC/JGN 9

**CM CUP:** Kamareddy Collector Ashish Sangwan inaugurated the second edition of the district-level CM Cup-2025 tournament at the Indira Gandhi Stadium, emphasizing that sports foster physical fitness, discipline, and leadership qualities among the youth. Lighting the ceremonial lamp alongside Additional Collector Victor, the Collector highlighted that such competitions provide an excellent platform for rural and urban youth to showcase their talent. He expressed hope that meritorious athletes from the district would qualify for state-level competitions and bring laurels to the region. Additional Collector Victor reiterated the government's special focus on sports development and encouraged athletes to utilize the available facilities to perform at their best. The competitions are being held across various disciplines throughout the district. In a display of enthusiasm, the District Collector personally played Kabaddi to inspire the participants before officially starting the games. PTC/KMR 13

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 12th FEB, 2026**
**MSV:HR (Released at 17:22) PAGE NO: 05**

**MULUGU:** Minister Seethakka visited the historic Ramappa Temple in Palampet, Mulugu district, and instructed officials to organize the upcoming Shivaratri celebrations on a grand scale. Following her visit, she inaugurated the Indira Mahila Shakti Canteen and an Ippa Puvvu laddu sales center operated by women's self-help groups. During this event, the Minister emphasized the government's commitment to empowering women economically through such initiatives, encouraging them to utilize these platforms for financial independence and community development and the minister said…PTC/MULUGU(BYTE) 8

**HEADLINES**

1. All set for tomorrow's municipal election counting in the State.
2. CM Revanth Reddy invites Defence Minister Rajnath singh for Gandhi Sarovar project .
3. India's trade surplus with the USA could cross 90 billion dollars, says SBI Research Report...
4. Minister Vakiti Srihari denies any involvement in Mahadevappa suicide, and states to face any consequences if the allegations against him are proven true.
5. India will take on Namibia at the Arun Jaitley Stadium in Delhi at 7 PM today in T20 world cup.

**ORDER**

NARAYANPET- CM RAJNATH- CM NAIDU- US TRADE - BJP US TRADE- PRADHAN

**BREAK**

SEETHAKKA- VAKITI- CS – GRANTS – CM CUP – FISHERIES – PM- ICC MEN'S T20- OTHER ITEMS IF ANY…..